# సీనియర్ పాత్రికేయులు రాధాకృష్ణ మరణం తీరని లోటు

## ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలామొద్దీన్

మందమర్రి, ఆగస్టు 13 (మనం న్యూస్): మందమర్రి సిటీ కేబుల్ సీనియర్ పాత్రికేయులు రాధాకృష్ణ మరణం పాత్రికేయులకు తీరనిలోటని మందమర్రి ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలామోద్దీన్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సీనియర్ పాత్రికేయులు సెగ్గం రాధాకృష్ణ (57) శనివారం రాత్రి ఆయన నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారు. గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ఆయన తుది శ్వాస విడిచారు. రాధాకృష్ణకు భార్య ముగ్గురు కుమారులున్నారు. గతంలో మందమర్రి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా, సలహాదారునిగా కూడా పనిచేసిన ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే మందమర్రి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రజా హితమే లక్ష్యంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి ధ్యేయంగా రాధాకృష్ణ పని చేశారని ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు కొనియాడారు.

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుని సంతాపం

రాధాకృష్ణ మృతి పట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గజ్జల రామచందర్ అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాధాకృష్ణ కుటుంబానికి ప్రెస్ క్లబ్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ



అధ్యక్షుడు బి.శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్ట్ సంఘం నాయకులు రవిరాజ్, క్లబ్ సభ్యులు వాసాల లింగయ్య, కడారి శ్రీధర్. మాదాసు కుమార్, సంతోష్ చారి. తులసి శ్రీనివాస్ ,మర్రి దేవేందర్. కుమ్మరి రమేష్ ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ



హుజురాబాద్, ఆగస్టు 13 (మనం న్యూస్): దేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సల్వాది సమ్మయ్యలు పట్టణంలో ఇంటింటికి వెళ్లి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఏడవ వార్డు కాకతీయ కాలనీ, ఆర్టీసీ డిపో సమీపంలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి మొదటి విడతగా 2వేల500 జెండాలు రాగా ఒక్కో వార్డుకు 80 చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ జి సాంబరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం కిషన్ రావు, సానిటరీ జవాన్లు ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, పి అనిల్ కుమార్, రోస్టాల సుదీర్, బండ మోహన్, బిఆర్ఎస్ నాయకులు పల్లె రవీందర్‌రావు, దూస మల్లేశం, తిరుపతిరెడ్డి, మహేందర్ రెడ్డి, నవీన్, పరంధాములు, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



మంచిర్యాల, ఆగస్టు 13 (మనం న్యూస్): ఐఎన్టీయుసి ప్రధాన కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ 70వ జన్మదిన వేడుకలను డాక్టర్స్ ఫోరం రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ డాక్టర్ దాసర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా జనక్ ప్రసాద్ ఎన్నో పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య, పానుగంటి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకోవాలి



మెట్ పల్లి, ఆగస్టు 13 (మనం న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని మెట్ పల్లి మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియా అధ్యక్షులు ఖుత్‌బొద్దిన్ పాషా పట్టణ ప్రజలతో పాటు డివిజన్ ప్రజలందరిని కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం రావడానికి ఎందరో ప్రాణత్యాగాలు చేసిన మహానుభావులను స్మరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆగస్టు 15న జాతీయ జెండాను ప్రతి ఇంటిపైన ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామియా కమిటీ ఉపాధ్యక్షులు షేక్ సాదక్ హుస్సేన్, ఫారుక్ అలీ, మీర్జా బేగ్, మహమ్మద్ షకీల్, మహమ్మద్ సమియొద్దీన్, జనరల్ సెక్రటరీలు మహమ్మద్ అజరుద్దీన్, మహమ్మద్ అఫ్రోజ్, సెక్రెటరీ అబ్దుల్ నయీమ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# శారీరక, మానసిక ఆధ్యాత్మిక రుగ్మతలు హీలీతో మటుమాయం

## డాక్టర్ రవి నారాయణ

మెట్ పల్లి, ఆగస్ట్ 13( మనం న్యూస్ ): ప్రజల శారీరక, మానసిక ఆధ్యాత్మిక రుగ్మతలను 'హీలీ' అనే వైద్య పరికరంతో పూర్తిగా తగ్గించుకోవచ్చని డాక్టర్ రవి నారాయణ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక అర్ బి ఫ్యామిలీ రెస్టారెంట్ లో జగిత్యాల సీనియర్ పాత్రికేయులు రవీందర్ రావు అధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సీనియర్ ఫ్రీక్వెన్సీ థెరపిస్ట్ డాక్టర్ రవి నారాయణ మాట్లాడుతూ నూతన టెక్నాలజీతో రూపొందించిన జర్మనీ బేస్డ్ హిలి డివైజ్‌ను ప్రపంచంలోనే ఇప్పటి వరకు 63 దేశాలలో ప్రభుత్వ అనుమతితో లక్షలాది మంది వినియోగిస్తున్నారని తెలిపారు. వారంతా ఆరోగ్యంతో ఆనందంగా జీవనం కొనసాగిస్తున్నారన్నారు. బి పి, మధుమేహం, థైరాయిడ్ , మోకాలు నొప్పులు, లివర్ , కిడ్నీ, హార్ట్, లంగ్స్ ,బ్రెయిన్ ల కు సంబందించి రుగ్మతలకు ఈ పరికరం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. హీలీ పరికరంతో ప్యాంక్రియాస్ అనే ప్రోగ్రామ్ ద్వారా షుగర్ వ్యాధిగ్రస్తులను నార్మల్ చేస్తుంది అని తెలిపారు. ఈ విధంగా అన్ని రోగాలను నయం చేసు కొనే అవకాశం గొప్ప అవకాశం వచ్చిందన్నారు.



అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన వారు తమ ఆరోగ్య సమ్యల గురించి డాక్టర్ దృష్టికి తీసుకురాగా వాటికి పరిష్కారమార్గాలను తెలిపారు. ఈ



కార్యక్రమంలో సుధాకర్, కే.రాజు కుమార్, భారత్ , ఉర్మడ్ల శ్రీనివాస్, లక్ష్మణ్, రాంప్రసాద్, హరీష్, కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ బ్రిడ్జిపై ఆనందాన్ని పంచేలా సాంస్కృతిక కార్యక్రమాలు



**- 15 న సాయంత్రం క్రాకర్ షో**

**- ప్రతి శని, ఆదివారాల్లో వీకెండ్ మస్తి కార్యక్రమాలు**

**: మంత్రి గంగుల కమలాకర్**

**- వీకెండ్ మస్తి పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13 (మనం న్యూస్): కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణాలతో గొప్ప పర్యాటక ప్రాంత్రంగా అభివృద్ధి చెందు తున్న కరీంనగర్ జిల్లాలోని ప్రజలకు ఆనందం, ఆహ్లాదం అందించే విధంగా ఈ నెల 15న సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కేబుల్ బ్రిడ్జిపై నిర్వహించనున్న వీకెండ్ మస్తి సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా వీకెండ్ మస్తికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గొప్ప పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటున్న కరీంనగర్ జిల్లాలో, అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యద్భుతంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జి వేదికగా జిల్లా ప్రజలను ఆక ర్షితులను చేస్తూ ఆకట్టుకునేలా 15 స్వాతంత్ర్య దినోత్సవం నాటి సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 1.00 ఒంటిగంట వరకు సాంస్కృతిక కార్యక్రమాలు,స్ట్రీట్ ఫుడ్, క్రాకర్ షో లతో పాటు పిల్లలను ఆకర్షించే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రతి శని ఆదివారాల్లో వీకెండ్ మస్తీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీకెండ్ మస్తీలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు స్ట్రీట్ ఫుడ్ అనే పేరుతో ఫుడ్ స్టాళ్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, క్రాకర్ షో, పిల్లలకు సంతోషాన్నిచే ప్లె గేమ్స్ ను ఏర్పాటు చేసేలా ఈవెంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రజలందరు అగస్టు 15 న కేబుల్ బ్రిడ్జి పై జరిగే కార్యక్రమాన్నికి హజరుకావాల్సిందిగా జిల్లా ప్రజలకు మంత్రి ఆహ్వానాన్ని పలికారు. ఈ కార్యక్రమాలను వీక్షించడానికి కేబుల్ బ్రిడ్జి వద్దకు వచ్చే సందర్శకులకు వాహనాల రాకపోకలతో ఇబ్బందులు తలెత్తకుండా ఇకపై ప్రతి శని ఆదివారాల్లో సాయత్రం 6 గంటల తరువాత భారీ వాహనాలను రాకపోకలు జరగకుండా దారిమల్లించడం జరుగుతుందని తెలిపారు. కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్ దేశంలో మొదటి స్థానాల్లో నిలువనున్నాయని, మానేరు రివర్ ఫ్రంట్ పనులు ఇప్పటికే 25 శాతం పనులు పూర్తవగా, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అద్భుతమైన రోడ్లు, ఐలాండ్ ల నిర్మాణాలతో కరీంనగర్ జిల్లా గోప్ప నగరంగా అభివృద్ధి చెందిందని, రివర్ ఫ్రంట్ పనులు పూర్తయి జిల్లా ఆస్తిగా నిలువనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై. సునీల్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేష్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, జడ్పిటిసి, ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వంలో

# బిసిల అభివృద్ధి

## మంత్రి గంగుల కమలాకర్




కరీంనగర్, ఆగస్టు 13 (మనం న్యూస్): సమైక్య రాష్ట్రంలో బిసిలు ఏమాత్రం ఆత్మగౌరవం లేకుండా బతకాల్సి వచ్చిందని, తెలంగాణ సిద్ధించాక ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోనే బిసిలు అభివద్ధి చెందుతున్నారని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు గాండ్ల చంద్రశేఖర్ అధ్యక్షతన పెరికకుల ఆత్మ గౌరవ సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గంగుల కమలాకర్ మాట్లాడుతూ కోకాపేటలో నిర్మించే తెలంగాణ రాష్ట్ర పెరిక కుల ఆత్మగౌరవ భవనానికి రెండు కోట్లకు బదులుగా ఐదు కోట్ల నిధులు ఇప్పించే బాధ్యతను తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈనెల 27న జరిగే భూమి పూజ మహోత్సవానికి హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటానని చెప్పారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌తో కలిసి పెరికగుల ఆత్మగౌరవ భావన నిర్మాణం పూర్తయ్యే వరకు అన్ని విధాల సహకరిస్తానని మంత్రి గంగుల కమలాకర్ చెప్పారు. ఎకరం 100 కోట్ల రూపాయల విలువ చేసే కోకాపేటలో ప్రతి బిసి కులానికి స్థలం కేటాయించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. బిసిల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి వారి అభ్యున్నతికి కేసీఆర్ పాటు పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీసీలంతా కేసిఆర్ కు మద్దతుగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. కరీంనగర్ పట్టణంలో కూడా పెరక కులస్తులకు భవన నిర్మాణం చేసుకోవడానికి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఈ నెల 27న జరుగనున్న ఆత్మగౌరవ భవన భూమి పూజ కార్యక్రమ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాలిశెట్టి సత్యనారాయణ అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, ప్రధాన కార్యదర్శి భూసాని శ్రీనివాస్, కోశాధికారి దొంగరి మనోహర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గీత విజయ్ కుమార్ ప్రచార కార్యదర్శి బందు శ్రీధర్ బాబు, భవన నిర్మాణం కమిటీ బాధ్యులు చుంచు ఉషన్న, గాండ్ల రాములు, కుంచాల శ్రీనివాస్, హరి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 24 వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన

**జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి**




కరీంనగర్, ఆగస్టు 13 (మనం న్యూస్ ): భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జిల్లా లోని సినిమా ధియేటర్ లలో జాతిపిత మహాత్మాగాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి ఒక ప్రకటనలో తెలిపారు.2022 లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో కూడా విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించగా, జిల్లా లోని విద్యార్థులు వీక్షించినారని,విద్యార్థులను ధియేటర్ ల వద్దకు ఉచితంగా తీసుకెళ్ళి క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం జరిగిందని తెలిపారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్రం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 14 వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని , 15 వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా, 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని కలెక్టర్ తెలిపారు.16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని,థియేటర్ల నిర్వహకులు, విద్యాశాఖ, రవాణా శాఖ, పోలీసు శాఖ, సమన్వయంతో అధికారులు గాంధీ చలన చిత్ర ప్రదర్శన ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా చిత్ర ప్రదర్శనను ఉచితంగా వీక్షించాలని కలెక్టర్ కోరారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ



కరీంనగర్, ఆగస్టు 13 (మనం న్యూస్): ఆజాదికా అమృత్ మహోత్సవ్ ముగింపు వేడుకలను పురస్కరించుకొని నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా ఆదివారం బిజెపి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలో ఆదివారం తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక ఎస్సారార్ కళాశాల మైదానం నుంచి ర్యాలీని ప్రారంభించారు. ఎస్ ఆర్ ఆర్ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగాతెలంగాణ చౌక్ వరకు కొనసాగింది. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవ్ ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయపార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నా మట్టి నా దేశం కార్యక్రమలో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీవరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నివాసాలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలతో పాటు అన్ని ప్రాంతాల్లో ఆగస్టు 15న తేదీన జాతీయ జెండా ఎగురవేసి, జాతీయ భావనను చాటి చెప్పాలని కోరారు. వ్యక్తిగత అభిప్రాయలు, కుల ,మత, ప్రాంత అభిప్రాయ బేధాలకన్నా జాతీయ భావనే అత్యుత్తమన్నారు. ప్రతి ఒక్కరూ నా దేశం అని భావించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. దేశం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో నడుచుకున్నప్పుడే మన స్వాతంత్ర సమరయోధుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల సందర్భంగా దేశ ఐక్యతకు దోహదపడే కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్లు కొలగాని శ్రీనివాస్, కాసర్ల ఆనంద్, బాస సత్యనారాయణ, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెంవాసుదేవరెడ్డి, రాజేంద్రప్రసాద్, కటకం లోకేష్,రాపర్తి ప్రసాద్, కచ్చు రవి,రమణారెడ్డి, స్వామి, బోంతల కళ్యాణ్ చంద్ర, మామిడి రమేష్ చైతన్య, సుధాకర్ పటేల్, లాల మురళి, రతన్ కుమార్, సాయి కృష్ణ, పాదం శివరాజ్, వాసు, నాంపల్లి శ్రీనివాస్,పురం హరిశంకర్, క్రాంతికుమార్,ఉప్పరిపల్లి శ్రీనివాస్, మహేష్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు

